RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

మంగళవారం 24 మార్చి 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 278 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

# అది భస్మాసుర హస్తంగా మారింది



- 'కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రతి ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు
- ఇప్పుడు రూ.12 వేలు ఇస్తామని బడ్జెట్‌లో చెబుతున్నారు
- ఈ ప్రభుత్వం రూ.19 వేల కోట్ల రైతు బంధు ఎగ్గొట్టింది.
- మాజీ మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం మాయమాటలతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. రైతుల పాలిట అభయ హస్తం భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసాను రూ.15 వేలకు ఎప్పుడు పెంచుతారో చెప్పాలని నిలదీశారు. ఇవాళ తెలంగాణ అసెంబ్లీలో హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు తీరుపై విమర్శలు గుప్పించారు. - మిగతా3లో



# డీఎంకేదే అధికారం

- తమిళనాడులో డీఎంకే కూటమికి 180 సీట్లు
- అన్నాడీఎంకే అలయెన్స్ 54 స్థానాలకే పరిమితం: లేటెస్ట్ సర్వే
- త్వరలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు
- ముమ్మరంగా డీఎంకే, అన్నాడీఎంకే కూటములు, టీవీకే ప్రచారం
- ఈ క్రమంలో విపక్ష అన్నాడీఎంకే కూటమికి షాక్ ఇచ్చిన 'అగ్ని న్యూస్ సర్వీస్' సర్వే

# మూసీ అభివృద్ధిని ఆపేస్తాం అనకండి

- కావాలంటే ఆ ముగ్గురితో ప్రత్యేక కమిటీ : సీఎం
- ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నాం
- మానవ తప్పిదాల వల్లే అనేక సమస్యలు వస్తున్నాయి
- దూరం తగ్గించేందుకు మూసీపై ఎలివేటెడ్ కారిడార్లు వేస్తాం
- శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన




హైదరాబాద్

మూసీ నది అభివృద్ధిలో భాగంగా ఎవరినీ నిరాశ్రయులను చేయమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ పరిధిలో ఉన్న బాధితులందరికీ పునరావాసం కల్పిస్తామన్నారు. మెరుగైన జీవన విధానానికి కావాల్సిన ప్రమాణాలు, విద్య, వైద్య సదుపాయాలు కల్పించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ తగిన న్యాయం చేస్తామని శాసనమండలిలో ప్రకటించారు. రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడవద్దని మూసీ ప్రాంత ప్రజలను కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ చారిత్రక నగరం, అనేక సరస్సులు, చెరువులు, గొప్ప కట్టడాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మానవ తప్పిదాల వల్లే ఇవాళ అనేక సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఆదాయ మార్గాలు పెరిగి - మిగతా3లో



## ప్రపంచంలో ఎక్కడ సమస్య వచ్చినా భారత్‌పై ప్రభావం

- భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి
- యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది
- లోక్‌సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ
- దేశీయ ఉత్పత్తిని కూడా పెంచుతున్నామని స్పష్టం



## 'ఈ ఏడాది అమెరికాలో జరగబోయే జీ20 సమ్మిట్ వల్ల నో యూజ్'

- పశ్చిమాసియా సంక్షోభాన్ని పరిష్కరించేందుకు 'విశ్వగురు' మోదీ ఎందుకు ప్రయత్నించట్లేదు?
- మిడిల్ ఈస్ట్‌లో అంతకంతకూ ముదురుతున్న యుద్ధం
- అక్కడి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ప్రధాని మోదీ దౌత్యపరమైన చొరవ తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్, నెతన్యాహులను వ్యతిరేకించడం మోదీకి ఇష్టం లేదని ఎద్దేవా

# త్వరలో మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ



- కేబినెట్‌లో పలు మార్పులు, చేర్పులు!
- అసెంబ్లీ సమావేశాలు ముగిశాక కసరత్తు
- ఇద్దరు, ముగ్గురు మంత్రులకు ఉద్వాసన పలికే ఛాన్స్
- అజారుద్దీన్‌కు ఇప్పటివరకు దక్కని ఎమ్మెల్సీ
- ఉత్తర, దక్షిణ తెలంగాణ సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు

హైదరాబాద్

ఏప్రిల్, మే నెలల్లో రాష్ట్ర మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు ఉంటాయని కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. మంత్రుల పని తీరు, సామాజిక వర్గాలు, ప్రాంతీయ సమతుల్యత ఈ మూడు అంశాలే ప్రామాణికంగా కేబినెట్ పునర్ వ్యవస్థీకరణకు ఏఐసీసీ పచ్చజెండా ఊపినట్లు పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గంలో నుంచి ఎవరిని తొలగిస్తారు? ఎవరిని కొత్తగా చేర్చుకుంటారన్న అంశంపై ఇప్పటికైతే స్పష్టత లేదు. ఇప్పటికీ పూర్తిస్థాయిలో విస్తరించని మంత్రివర్గం : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు దాటింది. అయితే ఇప్పటికీ - మిగతా3లో



# మండిపోతున్న మెట్రో ఛార్జీలు!

- ఢిల్లీలో కంటే ఇక్కడే ఎక్కువ
- దేశంలోని వివిధ నగరాల్లో మెట్రో ఛార్జీల సవరణలు
- ఢిల్లీలో తక్కువ - హైదరాబాద్ నగరంలో అధికం
- మెట్రో ఛార్జీలతో ప్రయాణం భారం!
- హైదరాబాద్ మెట్రో ఛార్జీలు ఎలా ఉన్నాయంటే?

హైదరాబాద్

ఢిల్లీ మెట్రో ప్రపంచంలోనే అత్యంత చౌకైన రవాణా వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తోంది. దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లో విస్తృతమైన మెట్రో నెట్‌వర్క్ ఉంది. విస్తరణపరంగా వెనకబడిన హైదరాబాద్ మెట్రోలో ప్రయాణ ఛార్జీలు ఏమో ఢిల్లీ మెట్రో కన్నా ఎక్కువగా ఉన్నాయి. మెట్రో విస్తరణ ఎంత ప్రధానమో, ప్రయాణ ఛార్జీలు అందుబాటులో ఉండటం అంతే ముఖ్యమని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. మెట్రోలో - మిగతా3లో



## ఇరాన్‌కు కశ్మీరీలు భారీ సాయం


- నగదు, బంగారం, నిత్యావసరాలు విరాళం
- కృతజ్ఞతలు తెలిపిన ఎంబసీ
- యుద్ధంతో ప్రభావితమైన ఇరాన్ ప్రజలకు కశ్మీర్ ప్రజలు సాయం
- నగదు, బంగారు, వెండి వస్తువులను సేకరించి పంపించిన ప్రజలు
- పోస్ట్ చేసిన ఇరాన్ ఎంబసీ

# ప్రపంచంలో ఎక్కడ సమస్య వచ్చినా భారత్‌పై ప్రభావం

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆ సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై మాత్రమే కాకుండా ప్రజల జీవన విధానంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన అన్నారు. సోమవారం లోక్‌సభలో ఆ అంశంపై మాట్లాడిన ప్రధాని, పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని స్పష్టం చేశారు.

అమెరికా-ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆ యుద్ధం నాలుగో వారంలోకి ప్రవేశించింది. దీని ప్రభావం భారత్‌పై కూడా పలు రంగాల్లో కనిపిస్తుందని మోదీ చెప్పారు. ముఖ్యంగా ఆర్థిక, భద్రతా, మానవతా కోణాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయని వివరించారు. భారత్‌కు అవసరమైన ముడి చమురు, సహజ వాయువు (గ్యాస్)లో పెద్ద భాగం పశ్చిమాసియా దేశాల నుంచే వస్తుందని ప్రధాని గుర్తు చేశారు. ఆ ప్రాంతం ఇతర దేశాలతో వాణిజ్యానికి కీలక మార్గంగా కూడా పనిచేస్తుందని చెప్పారు. అందువల్ల అక్కడి పరిస్థితులు దిగుమతులు, ఎగుమతులు, సముద్ర మార్గ రవాణాపై ప్రభావం చూపుతున్నాయని వివరించారు.

హర్మూజ్ జలసంధి ద్వారా భారత్‌కు భారీ స్థాయిలో చమురు, గ్యాస్, ఎరువులు వంటి కీలక వస్తువులు రవాణా అవుతున్నాయని తెలిపారు. అయితే యుద్ధ పరిస్థితుల వల్ల ఆ మార్గంలో నౌకల రాకపోకలు కష్టతరంగా మారాయని అన్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా అంతరాయం కలగకుండా చూసిందని మోదీ స్పష్టం చేశారు. దేశంలో ఎల్‌పీజీ వినియోగం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడి ఉందని ఆయన తెలిపారు. సుమారు 60 శాతం ఎల్‌పీజీ అవసరాలు దిగుమతుల ద్వారానే నెరవేరుతున్నాయని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశీయ వినియోగదారులకు ప్రాధాన్యం ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని,



అంతేకాకుండా దేశీయ ఉత్పత్తిని కూడా పెంచుతున్నామని వెల్లడించారు.

పశ్చిమాసియాలో దాదాపు ఒక కోటి మంది భారతీయులు నివసిస్తూ పనిచేస్తున్నారని ప్రధాని గుర్తు చేశారు. అలాగే వాణిజ్య నౌకల్లో కూడా పెద్ద సంఖ్యలో భారతీయ సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితులపై భారత్‌కు సహజంగానే ఎక్కువ ఆందోళన ఉంటుందని చెప్పారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అక్కడ ఉన్న భారతీయుల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్నామని మోదీ తెలిపారు. ఇప్పటికే పశ్చిమాసియా దేశాల అధినేతలతో రెండు దఫాలుగా మాట్లాడినట్లు చెప్పారు. భారతీయుల భద్రతకు వారు హామీ ఇచ్చారని వెల్లడించారు.

**భారతీయులకు 24 గంటల హెల్ప్‌లైన్లు, ఎమర్జెన్సీ సేవలు**

సంక్షోభం సమయంలో ఇప్పటివరకు 3.75 లక్షల మంది భారతీయులు సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారని తెలిపారు. ఇరాన్ నుంచి మాత్రమే దాదాపు వెయ్యి మంది తిరిగి వచ్చినట్లు చెప్పారు. అందులో 700 మందికి పైగా వైద్య విద్యార్థులు ఉన్నారని వెల్లడించారు. యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో కొన్ని మరణాలు, గాయాలు సంభవించాయని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. విదేశాల్లో ఉన్న భారతీయులకు 24 గంటల హెల్ప్‌లైన్లు, ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.


ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గల్ఫ్ దేశాల్లో సీబీఎస్ఈ 10, 12వ తరగతి పరీక్షలను రద్దు చేసినట్లు మోదీ పేర్కొన్నారు. విద్యలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంక్షోభాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించిందని ప్రధాని వివరించారు. దేశంలో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను గణనీయంగా పెంచినట్లు చెప్పారు. ప్రస్తుతం భారత్ వద్ద 5.3 మిలియన్ మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ నిల్వలు ఉన్నాయని, వాటిని 6.5 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

అదేవిధంగా గతంలో 27 దేశాల నుంచి మాత్రమే ఇంధనాన్ని దిగుమతి చేసుకునే భారత్, ఇప్పుడు 41 దేశాల నుంచి దిగుమతులు చేసుకుంటోందని మోదీ చెప్పారు. ఇది సరఫరా భద్రతను పెంచేందుకు తీసుకున్న ముఖ్యమైన నిర్ణయమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న క్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రధాని హెచ్చరించారు. కాబట్టి దేశం ఐక్యంగా ఉండి ఈ సవాళ్లను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కరోనా సమయంలో చూపిన ఐక్యతను మరోసారి ప్రదర్శించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# 'ఈ ఏడాది అమెరికాలో జరగబోయే జీ20 సమ్మిట్ వల్ల నో యూజ్'

పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభాన్ని పరిష్కరించేందుకు దౌత్యపరమైన చొరవ కోసం స్వయం ప్రకటిత 'విశ్వగురు' అయిన భారత ప్రధాని నరేంద్ర మోదీ బ్రిక్స్ సదస్సును ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదని కాంగ్రెస్ మండిపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహులను వ్యతిరేకించడం మోదీకి ఇష్టం లేదని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్) జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. "ఈ ఏడాది చివర్లో భారత్ అధ్యక్షతన దిల్లీలో 18వ వార్షిక బ్రిక్స్ సదస్సు జరగనుంది. ఇందులో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా, అర్జెంటీనా, ఈజిప్ట్, ఇథియోపియా, సౌదీ అరేబియా, ఇరాన్, యూఏఈ సభ్య దేశాలుగా ఉన్నాయి. పశ్చిమాసియా సంక్షోభాన్ని, దాని ప్రభావాలను ఎదుర్కోవడానికి ఒక దౌత్యపరమైన చొరవ తీసుకునేందుకు ఉద్దేశించిన శిఖరాగ్ర సమావేశాన్ని స్వయం ప్రకటిత 'విశ్వగురు' అయిన ప్రధాని మోదీ ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదు? దీన్ని బట్టి మోదీకి యూఎస్ అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను వ్యతిరేకించడం ఇష్టం లేదని స్పష్టంగా అర్థమవుతోంది" అని జైరాం రమేశ్ విమర్శించారు.

పశ్చిమాసియాలోని పరిస్థితులపై చర్చించడానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ నాయకులకు ఫోన్ కాల్స్ చేస్తున్నారని జైరాం రమేశ్ తెలిపారు. "ఈ సంభాషణలలో మన ఎల్ సుప్రీమోకు (మోదీకి) ఆలింగనాలు ఉండవు. చేతి వేలు ఊపుతూ, జ్ఞానబోధ చేస్తూ ఫొటోలు దిగే అవకాశాలు ఉండవు. అయితే శిఖరాగ్ర సమావేశాల్లో విలువైన



ముఖాముఖి చర్చలు జరపొచ్చు. ఏదైనా సంక్షోభానికి సంబంధించిన నిర్దిష్టమైన చర్యలను తీసుకోవచ్చు. ఈ ఏడాది జీ20కి అమెరికా అధ్యక్షత వహిస్తోంది. అప్పుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరిన్ని ఆవేశపూరిత ప్రసంగాలు, ఎగతాళి మాటలు తప్ప ఆ సమ్మిట్ వల్ల చెప్పుకోదగ్గ ఫలితాలేమీ ఉండవు" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

**దౌత్యపరమైన పరిష్కారం కావాలి: మనీశ్ తివారీ**

పశ్చిమాసియా సంఘర్షణ కారణంగా సరఫరా గొలుసులో ఏర్పడుతున్న అంతరాయాలపై కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి దౌత్యపరమైన పరిష్కారం కావాలని పిలుపునిచ్చారు. ముడి చమురు, సహజ వాయువు, ఎరువులు, ఆహారం, ఔషధాల సరఫరా గొలుసు అంతరాయం వల్ల కలిగే పరిణామాలను ప్రస్తావించారు. ఇంధనాన్ని వినియోగించే దేశాలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ప్రశ్నలు లేవనెత్తారు.

**'అక్కడ నిరూపయోగంగా మూడు వేల నౌకలు'**

"పశ్చిమాసియా సంక్షోభం అత్యంత ప్రమాదకరమైన దశలోకి ప్రవేశించింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్ , పర్షియన్ గల్ఫ్‌లో 3000 నౌకలు నిరుపయోగంగా ఉన్నాయి. ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్ తమ ఉద్రిక్తతలను తగ్గించుకోవాలి. దౌత్య మార్గం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. ఇంధనాన్ని వినియోగించే దేశాల్లో పరిస్థితి అంతకంతకు దిగజారుతోంది. ఎందుకంటే ఇది కేవలం ముడి చమురు, సహజ వాయువుకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. ఎరువులు, ఆహారం, ఔషధాలు, ప్రాణాలను కాపాడే అత్యవసర మందులకు కూడా సంబంధించినది. మొత్తం సరఫరా గొలుసు దెబ్బతింది" అని మనీశ్ తివారీ పేర్కొన్నారు.

**మోదీ అధ్యక్షతన మీటింగ్**


కాగా, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల వేళ ప్రధాని మోదీ అధ్యక్షతన ఆదివారం సాయంత్రం భద్రత వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో దేశంలో పెట్రోలియం, విద్యుత్, ఎరువుల రంగాల స్థితిగతులపై సీనియర్ మంత్రులతో చర్చించారు మోదీ. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, జైశంకర్, రామ్మోహన్ నాయుడు, హర్దీప్ సింగ్ పురి, సర్బానంద సోనోవాల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ తదితరులు పాల్గొన్నారు. గ్యాస్, పెట్రోల్, ఎరువుల సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని ప్రధాని మోదీ ఆదేశించారు.

# దేశీయ విమానయాన సంస్థల సమ్మర్ షెడ్యూల్ రిలీజ్ చేసిన డీజీసీఏ

దేశీయ విమానయాన సంస్థల వేసవి విమాన సర్వీసుల షెడ్యూల్‌ను డైరెక్టరేట్ జనరల్ ఫర్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విడుదల చేసింది. ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థల వెబ్‌సైట్‌ను సరిచూసుకోవాలని సూచించింది. అలాగే కార్యాచరణ అత్యవసర పరిస్థితుల కారణంగా చివరి నిమిషంలో విమాన షెడ్యూల్‌లో మార్పులు జరిగితే ఆయా విమానయాన సంస్థలను సంప్రదించాలని కోరింది. ఈ మేరకు మార్చి 29 నుంచి అక్టోబర్ 24 వరకు వర్తించే దేశీయ విమాన సర్వీసుల సమ్మర్ షెడ్యూల్‌ను సోమవారం రిలీజ్ చేసింది.

**విమాన ఛార్జీలపై పరిమితులు ఎత్తివేత**

దేశీయ విమాన ఛార్జీలపై విధించిన తాత్కాలిక పరిమితులను ఎత్తివేస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ ఆదివారం ప్రకటించింది. ఈ నిర్ణయం మార్చి 23 (సోమవారం) నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. గతేడాది డిసెంబర్‌లో ఇండిగో సంక్షోభం కారణంగా ప్రభుత్వం విధించిన ఈ పరిమితులను తొలగిస్తున్నట్లు పేర్కొంది. విమాన టికెట్ల ధరలపై పరిమితులు ఇకపై అవసరం లేదని తెలియజేస్తూ కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఓ ఉత్తర్వును ఆదివారం జారీ చేసింది. కాగా, ఈ నిర్ణయం మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా విమాన టికెట్ ధరలను నిర్ణయించుకోవడానికి విమానయాన సంస్థలకు అనుమతిస్తుంది. "ఇండిగో విమాన సర్వీసులకు భారీ స్థాయిలో అంతరాయం కలగడం వల్ల టికెట్ల ధరలలో తలెత్తే అసాధారణ పెరుగుదలను అరికట్టేందుకు గతేడాది డిసెంబరు 6న విమాన ఛార్జీలపై తాత్కాలిక పరిమితులు విధించాం. ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడడానికి, విమాన టికెట్లు అందుబాటులో ఉండేలా చూసేందుకు ఆ నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం విమానసంస్థల కార్యకలాపాలు సద్దుమణిగాయి.



అందుకే గతేడాది డిసెంబర్‌లో విధించిన ఛార్జీల పరిమితిని 2026 మార్చి 23 నుంచి ఉపసంహరించుకుంటున్నాం." అని కేంద్ర పౌర విమానయాన శాఖ పేర్కొంది.

**'ధరల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి'**

దేశీయ విమాన ఛార్జీలపై విధించిన తాత్కాలిక పరిమితులను ఎత్తివేసినప్పటికీ, విమానయాన సంస్థలు ధరల విషయంలో క్రమశిక్షణ పాటించాలని పౌర విమానయాన శాఖ స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరింది. విమాన ఛార్జీలు సహేతుకంగా, పారదర్శకంగా, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించింది. అలాగే ప్రయాణీకుల ప్రయోజనాలపై ప్రతికూల ప్రభావం పడకుండా చూడాలని విజ్ఞప్తి చేసింది. ముఖ్యంగా అధిక డిమాండ్, విమాన సర్వీసుల్లో అంతరాయాలు, ఇతర అత్యవసర పరిస్థితుల సమయాల్లో ఛార్జీలను అధికంగా పెంచిన ఏ సందర్భాన్నైనా తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించింది. విమాన ఛార్జీలను పౌర విమానయాన శాఖ నిశితంగా పర్యవేక్షిస్తూనే ఉంటుందని పేర్కొంది.

**60శాతం సీట్లపై అదనపు ఛార్జీలు రద్దు!**

మరోవైపు, విమాన టికెట్ల అదనపు ఛార్జీల విషయంలో ఇటీవలే కేంద్ర పౌర విమానయాన శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని విమానాల్లో కనీసం 60 శాతం సీట్లపై ఎలాంటి అదనపు ఛార్జీలు విధించకుండా ఉండేందుకు విమానయాన సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. ఆ అదేశాలపై దేశీయ విమానయాన సంస్థలు అసహనం వ్యక్తం చేశాయి. ఈ నిర్ణయంతో టికెట్ల ధరలను పెంచాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నాయి. ఈ మేరకు ఇండిగో, ఎయిరిండియా, స్పైస్‌జెట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ కేంద్ర పౌర విమానయాన శాఖకు లెటర్ రాసింది. విమానాల్లో కనీసం 60 శాతం సీట్లపై ఎలాంటి అదనపు ఛార్జీలు విధించకుండా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు తమ కీలక ఆదాయ మార్గానికి గండి కొట్టే విధంగా ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ తెలిపింది. ఈ చర్యల వల్ల విమానయాన సంస్థలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. తాము కోల్పోయిన ఆదాయాన్ని తిరిగి రాబట్టుకోవడానికి విమానయాన సంస్థలు ఛార్జీలు పెంచాల్సి వస్తుందని పేర్కొంది. ప్రయాణికుల ప్రయోజనం కోసం తీసుకున్న నిర్ణయం చివరికి వారికే ప్రతికూలంగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఈ నిర్ణయం తరచుగా విమానాల్లో ప్రయాణించేవారికి మరింత నష్టం చేకూరుస్తుందని అభిప్రాయపడింది. ధరల నిర్ణయం, సీట్ల కేటాయింపు అనేవి కీలకమైన వ్యాపార నిర్ణయాలని స్పష్టం చేసింది.

## డీఎంకేదే అధికారం



త్వరలో జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే కూటమి ప్రభంజనం సృష్టించనుందని చెన్నై కేంద్రంగా పనిచేసే 'అగ్ని న్యూస్ సర్వీస్' అనే సర్వే సంస్థ తేల్చింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే కూటమి 44.9శాతం ఓట్లను సాధిస్తుందని పేర్కొంది. రాష్ట్రంలోని మొత్తం 234 నియోజకవర్గాల్లో 180 స్థానాలను అధికార కూటమి కైవసం చేసుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. విపక్ష అన్నాడీఎంకే కూటమికి మరోసారి ఎదురుదెబ్బ తగలనుందని సర్వే సంస్థ వెల్లడించింది. ఈ కూటమి 38.5శాతం ఓట్లను సాధించి, 54 సీట్లకే పరిమితమయ్యే ఛాన్స్ ఉందని స్పష్టం చేసింది.

**అన్నాడీఎంకేకి షాక్!**

అన్నాడీఎంకే కూటమికి ఈ ఎన్నికల్లో చెన్నై రీజియన్‌లో ఎదురుదెబ్బ తగలనున్నట్లు 'అగ్ని న్యూస్ సర్వీస్' అనే సర్వే సంస్థ అంచనా వేసింది. ఆ ప్రాంతంలో ఒక్క సీటు కూడా అన్నాడీఎంకే కూటమి గెలవదని పేర్కొంది. మధ్య తమిళనాడు ప్రాంతంలో పళనిస్వామి నేతృత్వంలో కూటమి కేవలం 2 సీట్లు మాత్రమే దక్కించుకుంటుందని వెల్లడించింది. దీంతో అన్నాడీఎంకే కూటమి మరోసారి భారీ ఓటమిని చవిచూసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

**టీవీకే ప్రభావం అంతంతమాత్రమే!**

సినీనటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ ఈ ఎన్నికల్లో అంతంతమాత్రమే ప్రభావితం చూపిస్తుందని సర్వే సంస్థ 'అగ్ని న్యూస్ సర్వీస్' అంచనా వేసింది. 9.7శాతం ఓట్లను టీవీకే సాధిస్తుందని వెల్లడించింది. అలాగే, సీమాన్ నేతృత్వంలోని నామ్ తమిళర్ కచ్చి పార్టీ 4.8శాతం ఓట్ల వాటాను పొందే ఛాన్స్ ఉందని, ఇతర పార్టీలు కలిపి 2.1శాతం ఓట్లను దక్కించుకుంటాయని సర్వే సంస్థ పేర్కొంది. రాబోయే ఎన్నికల్లో టీవీకే అధినేత విజయ్, నామ్ తమిళర్ కచ్చి పార్టీ ప్రధాన సమన్వయకర్త సీమాన్ ఇద్దరూ ఓటమిని చవిచూసే అవకాశం ఉందని అంచనా వేసింది.

## ఇరాన్‌కు కశ్మీరీలు భారీ సాయం

అమెరికా-ఇజ్రాయెల్ కలిసి ఇరాన్?పై దాడి చేయడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతీకార దాడులతో యుద్ధం మరింత తీవ్రమవుతోంది. ఈ దాడుల వల్ల ఇరాన్?లోని చాలా ప్రాంతాలు దెబ్బతిన్నాయి. పాఠశాలలు, భవనాలు, ఆస్పత్రులు ధ్వంసమయ్యాయి. ఈ యుద్ధం వల్ల ఇప్పటికే 1000 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది నిరాశ్రయులు అయ్యారు. ఈ క్రమంలో ఇరాన్?కు జమ్ముకశ్మీర్?లోని ప్రజలు భారీ సాయం అందించేందుకు ముందుకొచ్చారు. నగదు, బంగారు ఆభరణాలు, రాగి పాత్రలు వంటి పంపించారు. ఇందుకు భారత్?లోని ఇరాన్ రాయబార కార్యాలయం కృతజ్ఞతలు తెలిపింది. యుద్ధంతో ప్రభావితమైన ఇరాన్ ప్రజలకు సహాయం చేయడానికి కశ్మీర్ ప్రజలు పెద్ద ఎత్తున విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యంగా షియాలు అధికంగా ఉన్న బుద్గామ్, బారాముల్లా జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. రంజాన్ మరుసటి రోజు ఆదివారం భారీ విరాళాలు వచ్చాయి. ప్రజలు నగదు మాత్రమే కాకుండా బంగారు ఆభరణాలు, పశువులు, సంప్రదాయ రాగి పాత్రలు వంటి విలువైన వస్తువులను కూడా విరాళంగా అందించారు.

**ఇంటింటికీ వెళ్లి సేకరణ**

ఇరానీయులకు సాయం చేసేందుకు ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో పిల్లల దగ్గర నుంచి పెద్ద వరకు, మహిళలు, పురుషులు అందురు పాల్గొన్నారు. మహిళలు తమ బంగారు ఆభరణాలను విరాళంగా ఇచ్చారు. అలాగే ఇళ్లలోని విలువైన వస్తువులను, కొందరు తమ పశువులను కూడా సాయంగా ఇచ్చారు. పిల్లలు సైతం తమ పొదుపు నగదును, ఈద్ సందర్భంగా పొందిన డబ్బును ఇచ్చారు.

**'వారికి సాయం చేయడం మన బాధ్యత'**

ఇరాన్? ప్రజలకు సాయం చేయడానికి ఈ విరాళాల కార్యక్రమాన్ని చేపట్టినట్లు శ్రీనగర్?లోని రైనావారి ప్రాంతానికి చెందిన అజాబ్? అహ్మద్ ఓ వార్త సంస్థకు తెలిపారు. ఈ యుద్ధం వల్ల ఇరాన్?లో భారీ విధ్వంసం జరిగిందని పేర్కొన్నారు. ఈ దాడుల వల్ల బాధపడుతున్న ప్రజలకు సహాయం మన బాధ్యత అని చెప్పారు.

**ఇరాన్ ఎంబసీ కృతజ్ఞతలు**

ఇది కేవలం సాయం మాత్రమే కాదని భావోద్వేగ అనుబంధాన్ని కూడా చూపించిందని భారత్?లోని ఇరాన్ రాయబార? కార్యాలయం పేర్కొంది. విరాళాల ఫొటోలను పంచుకుంటూ ఎక్స్?లో పోస్ట్ చేసింది. కశ్మీర్ ప్రజల మానవత్వం, సాయం తమకు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొంది. కశ్మీర్? ప్రజలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పింది.

## బొమ్మెన గ్రామంలో ఈతవనం ధ్వంసం

**దోషులపై కఠిన కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి**

**జీవనోపాధి కోల్పోయిన గౌడ కులస్తులు**

**తమకు న్యాయం జరగాలని బొమ్మెన గౌడ కులస్తులు**

జగిత్యాల జిల్లా స్టాపర్ మహన్ న్యూస్ ప్రతినిధి బత్తిని శ్రీనివాస్ గౌడ్ కథలాపూర్ మండలం లోని బొమ్మెన గ్రామంలో గౌడ కులస్తులకు వారి జీవన ఉపాధి అయినటువంటి ఈతవనం 300 చెట్లని ట్రాన్స్ఫార్మర్ పెద్దమనుషులు ధ్వంసం చేసిన కారణంగా జీవన ఉపాధి కోల్పోయిన తమకు తగిన న్యాయం జరగాలని బొమ్మెన గ్రామ గౌడ కులస్తులు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ మరియు జిల్లా గౌడ సంఘం మండలాల అధ్యక్షులు అందరూ కలిసి సోమవారం రోజున కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది చెట్లు నరికిన వారిని అదుపులోకి తీసుకోవాలని కొత్త చెట్లను నాటి వాటికి అవసరమైన బోర్ మరియు డ్రిప్ ఇరిగేషన్ మరియు ఆర్డీవో గారు సర్వే నిర్వహించి భూమి యొక్క సరిహద్దులను చూపించాలని కోరడం జరిగింది అనంతరం తహసిల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు.



మహాన్ న్యూస్

# నేడు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దుబ్బాక ర్యాలీ

**మహాన్ న్యూస్,దుబ్బాక, మర్చి 23:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలో భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురుల వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దుబ్బాకలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు సిద్దిపేట జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం పోరాటంలో పాల్గొంటున్నారని 1931 మార్చి 23న ముగ్గురూ ఉరితీయబడ్డారని తెలిపారు.స్వాతంత్ర పోరాటం జరుగుతున్న క్రమంలో మత తత్వశక్తులు చెలరేగుతున్నాయి. ముస్లింలీగ్-హిందూ మహాసభ ప్రజల ఐక్యతకు గండికొట్టాయనీ వీటకి వ్యతిరేకంగా భగత్‌సింగ్ హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీ ఏర్పాటు చేశారని తెలిపారు.భగత్‌సింగ్‌కు దేశ స్వాతంత్ర్యం అధికార మార్పిడి తోనే పూర్తికాదని సోషలిజమే మార్గమనీ హిందుస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీగా ఏర్పరచారనీ,భగత్‌సింగ్ పార్లమెంటులో బాంబులు వేశాక తరువాత కరపత్రాలు విసిరి విప్లవం వర్థిల్లాలీ అన్నారు,ఇంకా సాధించవలసింది అదే- ఇంక్విలాబ్ జిందాబాద్. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయం అన్నారు. మళ్లీ ఈరోజు అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలపై ఆధిపత్యం కోసం వెనిజులా అధ్యక్షుడు మీ అక్రమంగా అరెస్టు చేసి అమెరికాలో నిర్బంధించిన పరిస్థితి ఉందని ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై దాడి చేస్తూ ఆ దేశ ముఖ్య నాయకుడిని హతమార్చి చందని విమర్శించారు అమెరికా సామ్రాజ్యవాదానికి భారతదేశ ప్రభుత్వం మళ్లీ లొంగి పనిచేస్తుందని ఈ భారత దేశ సార్వభౌమాధికారానికి విదేశాంగ విధానానికి పూర్తిగా విరుద్ధమని విమర్శించారు సామ్రాజ్యవాద అమెరికాకు మన దేశాన్ని తాకట్టు పెట్టడం దుర్మార్గమైన చర్య అని ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈరోజు భగత్ సింగ్ గారి




ఆశయాలతో మరో పోరాటాలకు యువత అన్ని వర్గాల ప్రజలు సిద్ధపడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐదవ జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన సిఐటియు దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షుడు ఎండి సాజీర్ నాయకులు ఎండి సాదిక్ ఎల్లం నాగరాజు దేవయ్య ఎల్లప్ప శ్రీనివాస్ స్వామి రవి శారద సంతోషి లత, గ్యాన్ రెడ్డి, రాజిరెడ్డి,శివకుమార్, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

## కుబీర్ మండలంలో పలు గ్రామ పంచాయతీ నూతన భవనాలకు నిధులు మంజూరు చేసిన మాజీ ఎమ్మెల్యే..




**మహాన్ న్యూస్ మార్చ్23 నిర్మల్ జిల్లా. ముదోల్** నియోజకవర్గం . కుబీర్ మండలంలోని. సిరిపెల్లి తండా గ్రామ పంచాయతీ నూతన భవన కోసం 20 లక్షల రూపాయలు. హంపోలి గ్రామ పంచాయతీ నూతన భవనం కోసం 20 లక్షలు. దావూజీ నాయక్ తండ గ్రామ పంచాయతీ నూతన భవనం కోసం 20 లక్షల రూపాయల. ఇరేగావ్ తాండ గ్రామ పంచాయతీ నూతన భవనం కోసం 20 లక్షల రూపాయలు. చాత గ్రామ పంచాయతీ నూతన భవనం కోసం 20 లక్షల రూపాయలు. మండలంలో నూతన గ్రామ పంచాయతీల కోసం 1 కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింది.నూతన గ్రామ పంచాయతీల మంజూరి పత్రాలను భైంసా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ రావు పటేల్ గ్రామ సర్పంచ్లు మండల నాయకులతో చేతుల అందజేశారు. నూతన గ్రామ పంచాయతీల భవనల కోసం నిధులు మంజూరు చేసిన. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి కుబీర్ మండల్ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలోనిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంక బాబు . నిర్మల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జాదవ్ దత్తురాం.కుబీర్ మండల అధ్యక్షులు బసిరోద్దీన్.కుబీర్ మండల జనరల్ సెక్రెటరీ పానాది శివాజీ. సిరిపల్లి తండ 3 గ్రామ సర్పంచ్. క్రాంతి కుమార్.పల్సి తండ గ్రామ సర్పంచ్ అర్జున్ ఆడే. రంజని తండా గ్రామ సర్పంచ్ రంగారావు. ఆత్మ డైరెక్టర్ గోకుల్ దాస్. జెవంతరావు. సుధాం. మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులను సన్మానించిన సమతా ప్రకాష్ ముదిరాజ్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 23** సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కి ఎంపిక అయ్యిన ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు ఆదిత్య, శ్రావణ్ ఈనెల కర్ణాటకలోని దావణగేరి యూనివర్సిటీలో 26 శీ 29 వరకు జరిగే ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఇద్దరూ క్రీడాకారులు సెలెక్ట్ కావడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎంపికైనందువలన వీరిద్దరికీ మహేశ్వరం నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సమతా ప్రకాష్ అభినందించడంతో పాటు వీరికి 10,000 ఆర్థిక సహాయం క్రీడాకారులకు అందించినారు. క్రీడాకారులను ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి గారు , అధ్యక్షులు సురేందర్ , రంగారెడ్డి జిల్లా ఖో ఖో అసోసియేషన్ కోశాధికారి ముత్యాల మహేందర్ క్రీడాకారులను అభినందించడం జరిగింది.

## జీడిమెట్లలో గంజాయి ముఠాలకు చెక్





: బస్తీ బాటతో ప్రజల గళం పోలీస్ శాఖకు వినిపించిన దాసు సురేశ్ ! ప్రజల మధ్యకి వెళ్లి సమస్యలు పరిష్కారం బీసీ రాజ్యాధికార సమితి దూకుడు! బస్తీల్లో వివక్షకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభం! బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు న్యాయం ఎక్కడ? ప్రజల ఐక్యతే ఆయుధం: సమిష్టి పోరాటంతోనే మార్పు సాధ్యం దాసు సురేష్, వ్యవస్థాపక అధ్యక్షులు, బీసీ రాజ్యాధికార సమితి బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో జీడిమెట్లలో నిర్వహించిన "బస్తీ బాట" కార్యక్రమం ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వేదికగా నిలిచింది. సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం స్థానిక నాయకురాలు బాల్నే లలిత నేతృత్వంలో జరిగింది. బస్తీల్లో గంజాయి ముఠాల వేధింపులపై ప్రజలు వేదిక నుండే ఏసీపీ శంకర్ రెడ్డికి ఫిర్యాదు చేయగా, ఆయన తక్షణమే స్పందించి ప్రత్యేక పోలీస్ బృందాలను రంగంలోకి దింపుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు వితంతు, వికలాంగుల పెన్షన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రేషన్ కార్డులు, రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను ప్రస్తావించారు. దాసు సురేశ్ వెంటనే సంబంధిత డిప్యూటీ కమిషనర్‌కు ఫోన్ ద్వారా సమస్యలను తెలియజేసి పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. అలాగే బాధితుల వివరాలను నివేదిక రూపంలో జోనల్ కమిషనర్‌కు సమర్పిస్తామని తెలిపారు. బీసీ సంక్షేమ పథకాల అమలు లోపం, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, కులవృత్తి సహాయం వంటి అంశాలపై సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా వినతిపత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో జాప్యం, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందుల కొరత, రోడ్లు-డ్రైనేజీ సమస్యలు, స్మార్ట్ మీటర్ బిల్లులు, రేషన్ కార్డు లింకేజీ వంటి అనేక సమస్యలను నేరుగా వెల్లడించారు. తదనంతరం జరిగిన సమావేశంలో దాసు సురేశ్ మాట్లాడుతూ, ప్రజల దగ్గరకు వెళ్లి సమస్యలు పరిష్కరించడమే నిజమైన నాయకత్వమని అన్నారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు దాటినా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజకీయ ప్రాతినిధ్యం, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల అమలులో ఇంకా వివక్ష కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రాజ్యాధికార సమితి "బస్తీ బాట" కార్యక్రమం ద్వారా ప్రజల దగ్గరకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలో +ఎవీజ స్థాయిలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ప్రజల సమస్యలను అధికారులకు నేరుగా చేరవేసి పరిష్కారం సాధించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కమిటీ ఏర్పాటు ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బాల్నే లలితను రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నియమించారు. జీడిమెట్ల బస్తీ బాట కమిటీని 21 మంది సభ్యులతో ప్రకటించారు. ఈ కమిటీ స్థానిక ప్రజల సమస్యలను నిరంతరం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించనుంది. సమిష్టి ఉద్యమానికి పిలుపు ప్రజలు సమిష్టిగా ఉద్యమిస్తేనే సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని దాసు సురేశ్ పేర్కొన్నారు. బీసీలకు రాజకీయ అధికారం, సామాజిక గౌరవం, ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రజలు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి సీఈఓ పోశాల సరస్వతి, సీనియర్ సిటిజన్స్ విభాగం అధ్యక్షురాలు శారదాదేవి, అచ్చి సీత, అచ్చమ్మ, నందిని, మోహన్ రావు రాజా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు బీవీఆర్ ఆకస్మిక మృతి..



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ నందిగామ నియోజకవర్గం** కంచికచర్లకు చెందిన సీనియర్ పాత్రికేయులు బచ్చు వెంకటేశ్వరరావు (బీవీఆర్) (53) గుండెపోటుతో సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా మృతి చెందారు. మధ్యాహ్నం 10 గంటల సమయంలో విధి నిర్వహణలో భాగంగా బయటకు వెళ్ళారు. మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో మట్లాడుతూ ఒక్కసారిగా కుప్పకూలి అపస్మారక స్తితిలోకి వెళ్ళాడు. 108 సిబ్బంది అపస్మారక స్తితిలో ఉన్న బచ్చు వెంకటేశ్వరరావు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. బీవీఆర్ కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. దశాబ్దాల కాలంగా సత్యాగ్రహం పత్రికలో పాత్రికేయునిగా పని చేస్తూ అందరికీ తలలో నాలుకగా మెలిగాడు. బీవీఆర్ ఆకస్మిక మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. బీవీఆర్ మృతి బాధాకరం.. సీనియర్ పాత్రికేయులు బచ్చు వెంకటేశ్వరరావు ఆకస్మిక మృతి బాధాకరమని పలువురు పాత్రికేయిలు అన్నారు. బీవీఆర్ మృతి విషయం తెలియగానే కంచికచర్ల ప్రెస్ క్లబ్ అద్యక్షులు గంగిరెడ్డి రంగారావు, సీనియర్ పాత్రికేయులు నన్నపనేని దుర్గారావు, యల్ నాగమల్లేశ్వరరావు, తోట క్రాంతి, చాపా సత్యం, మోహన్ రావు, కొండేటి శివ, తాటి రామకృష్ణ, చాప రామ్మోహన్రావు, పమిడిమర్రి రంగారావు, వీరులపాడు ప్రెస్ క్లబ్ అద్యక్షులు గొపిశెట్టి ప్రసాద్, మాజీ అధ్యక్షులు మాతంగి పుల్లారావు, పత్తిపాటి వాసు తదితరులు బివిఆర్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పలు పార్టీ ల నాయకులు నివాళి బీవీఆర్ మృతి విషయం తెలియగానే వైసిపి పట్టణ అద్యక్షుడు వేమా సురేష్ బాబు, ఏఎంసి మాజీ చైర్మన్ కాలవ పెదబాబు, రాధా రంగా మిత్ర మండలి సభ్యులు దాసరి రాజా, గ్రంధి ప్రసాద్, గ్రంధి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు దాసరి రాము, నన్నపనేని బాబు తదితరులు నివాళులర్పించారు

## ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేట్ మెంబర్ బిల్లుకు స్పీకర్ సహకరించాలని లండన్ ఎన్నారైల విజ్ఞప్తి


ఎన్నారై బీఆర్ఎస్ నాయకులు అనిల్ కూర్మాచలం నవీన్ రెడ్డి





**జగిత్యాల జిల్లా స్టాపర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలైన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలని మోసం చేస్తుందని ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు లండన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అనుమతించాలని అనిల్ కూర్మాచలం ఎన్నారైల పక్షాన స్పీకర్ గడ్డం ప్రసాద్ గారికి విజ్ఞప్తి చేశారు. అత్యంత కీలకమైన ఈ బిల్లును ఆమోదిస్తే ప్రజలకు భరోసా లభిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలని అడిగే అధికారం న్యాయ పరంగా పోరాడే శక్తి ఉంటుందని అనిల్ కూర్మాచలం తెలియజేసారు. ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇంకా ఎక్కువ రోజులు ప్రజల్ని మోసం చేస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా తప్పించుకోలేదని అసెంబ్లీ స్పీకర్ గారు ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేట్ మెంబర్ బిల్లుకు సహకరించి ప్రజల పక్షాన నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో ఎన్నారై బీఆర్ఎస్ యూకే నాయకులు అశోక్ గౌడ్ దుసారి రత్నాకర్ కడుదుల, సిక్కా చంద్రశేఖర్ గౌడ్, సత్యమూర్తి చిలుముల, హరి గౌడ్ నవపేట్, రవి ప్రదీప్ పులుసు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఱ

## భక్తి మార్గంలో యువకులుడ చేవెళ్లలో హనుమాన్ దీక్షలు



**చేవెళ్ల,మార్చి 23 చేవెళ్లలో యువత ఆధ్యాత్మికత వైపు అడుగులు వేస్తూ** హనుమాన్ దీక్షలను స్వీకరించడం విశేషంగా మారింది. హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో జరిగిన కార్యక్రమంలో పలువురు యువకులు దీక్షలు తీసుకున్నారు. అర్చకులు వాసుదేవ్ ఆధ్వర్యంలో మాలధారణ నిర్వహించారు. యువత పాల్గొని భక్తి, శక్తి, నియమ నిష్టలతో జీవనం గడపాలని సంకల్పించారు. దీక్ష ద్వారా శారీరక, మానసిక శుద్ధి కలుగుతుందని, సమాజానికి సేవ చేయాలనే బాధ్యత పెరుగుతుందని వారు పేర్కొన్నారు. లోకక్షేమం, దేశాభివృద్ధి కోసం తమ వంతు పాత్ర పోషించాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 2న జరగనున్న హనుమాన్ జయంతి సందర్భంగా చేవెళ్లలో నిర్వహించనున్న "వీర హనుమాన్ విజయ యాత్ర"ను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ యాత్రలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దీక్ష స్వీకరించిన వారిలో చంద్రశేఖర్, శ్రీపాల్, మహేందర్, సురేందర్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## పద్మశాలి మహిళ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కర్నాటి మీనాక్షి




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 23** ఆదివారం ఎల్బీనగర్ పద్మశాలి మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కర్నాటి మీనాక్షి మనోహర్ మరియు ఎల్బీనగర్ మహిళా విభాగం కార్యదర్శి వనం శోభ గారి నుండి కర్నాటి మీనాక్షికి ఒక మెమొంటో మరియు శాలువాతో సత్కరించిన వనం శోభ ఎల్బీనగర్ పద్మశాలి మహిళా విభాగం కార్యదర్శి, ఈ యొక్క కార్యక్రమాన్ని ఎల్బీనగర్ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి ఊరకొండ రమాదేవి గారి ఆధ్వర్యంలో జరిగిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను, గౌరవ సలహాదారులు, పున్న నిర్మల గణేష్, పేరాల సుజాత, గుత్తికొండ పూర్ణిమ, విడం సంతోషి, చిలుకూరు మాధవి, ఐటి పాముల స్రవంతి, బోడనిర్మల, వనం శోభ, సోమ కవిత, బొడ్డు అన్విత, పొట్ట బత్తిని పద్మ, సంగిశెట్టి భార్గవి, బండారు సుజాత, రావిరాల సంధ్యారాణి, చేరుపల్లి వర్ణ లీల, చింత ఉమా, కర్నాటి చైతన్య చంద్రకాంత్ వీరందరి యొక్క ఆధ్వర్యంలో నిన్న జరిగినటువంటి అంతర్జాతీయ మహిళా విభాగం కార్యక్రమం విజయవంతంగా జరిగిందని చెప్పడానికి నేనే నిదర్శనం నేనే నిలువెత్తు సాక్షం మరియు ఈ యొక్క పద్మశాలి మహిళా విభాగం కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి నిర్వాహకులు గడ్డం లక్ష్మీనారాయణ గారికి, మరియు ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు నిరంతర పద్మశాలీల కోసం నేత కోసం చేనేత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నా తమ్ముడు పున్న గణేష్ గారికి, మరియు గుర్రం శ్రవణ్ గారికి, కౌకుంట్ల రవితేజ గారికి, మీ అందరికీ కూడా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ పెద్దన్న పాత్ర పోషిస్తున్న కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్ మరియు, కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, కె ఎమ్ ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, మనోహర్ అను నాలుగు పదములు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్

మహాన్ న్యూస్

# డాక్టర్ రామ్ మనోహర్ లోహియా జయంతి సందర్భంగా అభినందనలు నివాళులు అర్పిస్తూ మీ కర్నాటి


**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 23** నేడు స్వర్గీయ డాక్టర్ రామ్ మనోహర్ లోహియా జయంతి సందర్భంగా వీరికి మరొక్కసారి అభినందనలు నివాళులు శ్రద్ధాంజలి ఘటిస్తూ వీరి యొక్క జననం, 23,3,1910, రోజున వీరి యొక్క జన్మదినము మరి వీరి యొక్క మరణం, 12,10,1967, ఆరోజున వీరు మరణించినారు భారత స్వాతంత్ర ఉద్యమంలో ఒక కార్యకర్త సోషలిస్టు రాజకీయ నాయకుడు రామ్ మనోహర్ లోహియా ఉత్తర ప్రదేశ్ లోని అక్బర్పూర్ లోని హీరాలాల్ చందా దంపతులకు జన్మించినారు రామ్ మనోహర్ లోహియా 1929లో సంవత్సరంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ బి ఏ తన గ్రాడ్యుయేషన్ను పూర్తి చేసినారు తన పి హెచ్ డి 1932లో జర్మనీలోని విశ్వవిద్యాలయం నుండి పట్టా పొందినారు బ్రిటిష్ తత్వశాస్త్రం గురించి తన అభిప్రాయాన్ని తెలియజేయడానికి జర్మనీలోని బెర్లిన్ విశ్వవిద్యాలయానికి హాజరుకావాలని ర్ణయించుకున్నారు అతను త్వరలోనే జర్మనీ నేర్చుకున్నారు అతని అత్యుత్తమ విద్య పనితీరు ఆధారంగా ఆర్థిక సహాయం పొందాడు క్విట్ ఇండియా ఉద్యమంలో రాజకీయ ప్రారంభం భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీకి పునాది వేశారు 1921లో మహాత్మా గాంధీ నేతృత్వంలోని సత్యాగ్రహ మార్చిలో పాల్గొన్నారు జాతీయ నాయకునిగా అతను చేసిన మొదటి పని బాలగంగాధర్ తిలక్ మరణం పై హర్తాల్ నిర్వహించడం 1928లో సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా నిరసనలో పాల్గొన్నారు లోహియాపాల్గొన్నందుకు లోహియాను 1939లో అరెస్టు చేశారు ప్రభుత్వ సంస్థలను బహిష్కరించడానికి ప్రజలను ప్రేరేపించినందుకు అతనిపై అభియోగాలు మోపినారు 1940లో సత్యాగ్రహం ఇప్పుడు అనే వ్యాసం కోసం అతడిని అరెస్టు చేశారు 1944లో మళ్లీ లోహియాను అరెస్ట్ చేసినారు స్వాతంత్రం అనంతరం లోహియా హిందీని భారతదేశానికి అధికార భాషగా చేసినందుకు ఎంతగానో కృషి చేసినారు ఇంగ్లీష్ వాడకం అసలు ఆలోచనకు అడ్డంకి విద్యావంతులైన చదువురాని ప్రజలను మధ్య అంతరం అని అతను నమ్మారు హిందీ భాషను పునరుద్ధరించడానికి మనం ఏకం చేద్దాం అనే ఆలోచనలో ఉండేవారు లోహియా 1921లో జవహర్లాల్ నెహ్రూ ను కలిశారు కొన్ని సంవత్సరాలుగా వారు సన్నిహితంగానే స్నేహాన్ని పెంచుకున్నారు అయినప్పటికీ నెహ్రూ తన రాజకీయ విశ్వాసాల పై నిందలు వేయడానికి ఎప్పుడు వెనుకాడ లేదు అనేక ముఖ్య విషయాలపై నెహ్రూతో బహిరంగంగా తన అసమ్మతిని వ్యక్తం చేసినారు ఇంత గొప్ప వ్యక్తి ఒక నెహ్రూనే ఎదురించిన గొప్ప యోధుడు రామ్ మనోహర్




లోహియా గారి జయంతి సందర్భంగా మరొకసారి అభినందనలు నివాళులు శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు, కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, కేఎంఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, మనోహర్ అను నాలుగు పదములు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్ గా

# భగత్ సింగ్ సుఖ్ దేవ్ రాజగురు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ మీ కర్నాటి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 23** నేడు స్వర్గీయ భగత్ సింగ్, రాజ్ గురు ,మరియు సుఖ దేవ్, అపారమైన దేశభక్తి మరియు త్యాగం కారణంగా యువత మరియు విప్లవకారులలో జాతీయ చైతన్యం తీవ్రంగా చర్చించడం జరిగింది ఈ వీరులు తమ విప్లవాత్మక చర్యలు మరియు వారి త్యాగాలతో బ్రిటిష్ సామ్రాజ్యం యొక్క మూలాలను ప్రాథమికంగా కదిలించే పని చేశారు భగత్ సింగ్ గారి జననం, 29,9,1907, ఆ రోజున వీరు జన్మించినారు వీరి యొక్క నివాసము బంగ జీ రన్ వా లా ఆఫ్ సి పైసాలాబాద్ జిల్లా లా లాపుర పంజాబ్ బ్రిటిష్ పాలిత ప్రాంతం భారతదేశం ప్రస్తుతం పాకిస్తాన్ వీరి యొక్క మరణం మార్చ్ 23 1931 అప్పటికి వారి యొక్క వయస్సు 23 సంవత్సరములు వీరి యొక్క మరణం లాహోర్ పంజాబ్ రాష్ట్రం బ్రిటిష్ పాలిత భారతదేశం పాకిస్తాన్ వీరి యొక్క మరణం, 23,3,1931, ఆ రోజున వీరి యొక్క వయస్సు 23 సంవత్సరంలో పంజాబ్ బ్రిటిష్ పాలిత భారతదేశం నేడు పాకిస్తాన్ ఆర్గనైజేషన్ నవ జవాన్ భారత సభ హిందూస్తాన్ సోషలిస్ట్ పబ్లిక్ అసోసియేషన్ కీర్తి కిసాన్ పార్టీ ఉద్యమం భారత స్వాతంత్రం హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అండ్ పార్టీ స్థాపన సభ్యులలో ఈయన ఒకరు ఇప్పటి పాకిస్తాన్లో ఉన్న లాలూర్ జిల్లా బంగ గ్రామంలో కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు భగత్ సింగ్ గారు జన్మించినారు భారత్ బ్రిటిష్ పాలన ను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో అతను జన్మించినాడు యుక్త వయసులోనే ఐరోపా విప్లవ ఉద్యమాలను గురించి చదివిన సింగ్ ఆరాజక వాదం సౌమ్య వాదమునకు మోటివేషనల్ అనేక విప్లవాత్మక సంస్థల్లో అతను చేరాడు గణతంత్ర సంఘం హెచ్ఆర్ఏఎస్ లో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అనతి కాలంలోనే అందులోని నాయకులలో ఒకరుగా ఎదిగినారు అతను ఆ తరువాత దానిని హిందుస్థాన్ సౌమ్యవాద గణతంత్ర సంఘం ఎస్ఐయుగా మార్చాడు భారత బ్రిటిష్ రాజకీయాల ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ 64 రోజులు నిరాహార దీక్ష చేపట్టడం ద్వారా సింగ్ కు విపరీతమైన మద్దతు కూడగట్టుకున్నాడు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ హత్య నేపథ్యంలో ఒక పోలీసు అధికారిని కాల్చి చంపినందువలన అతనికి ఉరిశిక్ష విధించారు అతను ఉత్తరాయితత్వం భారత స్వాతంత్ర సిద్ధికి పోరాడేలా భారత యువతను ప్రేరేపించినాడు నేడు వీరి యొక్క వర్ధంతి 95 వ వర్ధంతి సందర్భంగా నివాళులు, నేడు మరొక్కసారి, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్, వర్ధంతి సందర్భంగా వీరికి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ వీరు ముగ్గురు భారత దేశ వీరులు వీరి యొక్క త్యాగం నేటి యువత స్మరించుకోవాలి బ్రిటిష్ పాలకుల చెర నుండి మాతృభూమి విముక్తికై ఆయా ప్రాణాలను ధార పోసిన అమరవీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుగుదేవ్ వీరి త్యాగాలు స్మరించుకుందాం ముగ్గురు స్వాతంత్ర సమరయోధులు 95 వ వర్ధంతిని షాహిన్ దివస్ గా జరుపుకుందాం భగత్ సింగ్ రాజ్ గురు మరియు సుగ్దేవ్ గారు అమరత్వం మార్చి 23 ప్రజాస్వామ్య వ్యతిరేక దినంగా పాటిస్తారు భారత స్వాతంత్ర పోరాట చరిత్రలో తమ చివరి శ్వాస వరకు స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడిన షాహిద్ ఏ ఆజం భగత్ సింగ్ రాజ్ గురు మరియు సుగ్దేవ్ పేర్లను గౌరవంగా తీసుకుంటారు మార్చి 23 1931 న లాహోర్ సెంట్రల్ జైలులో భగత్ సింగ్ రాజ్ గురు మరియు సుఖదేవ్ లకు ఉరి తీసిన ప్పుడు దేశం అంతటా బ్రిటిష్ వారిపై ఆగ్రహం వెళ్ళు వ్యక్తింది ఉరి ఎక్కిన ముగ్గురు మొదట నాగుపామును ముద్దాడారు ఆ తర్వాత తమ చేతులతో సంతోషంగా ఆ ఉచ్చును మెడలో వేసుకున్నారు ఇది చూసిన జైలు




వార్డెన్ యువకులకు మతిస్థిమితం లేదు పిచ్చి పట్టింది అని వ్యాఖ్యానించడం విశేషం నేడు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా మనమందరం కూడా మరొకసారి స్మరించుకుందాం. వీరికి నివాళులర్పిద్దాం శ్రద్ధాంజలి ఘటిస్తాం మీ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు, కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, కే ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, మనోహర్ అను నాలుగు పదములు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్

# భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సిఐటీయు ఆధ్వర్యంలో ర్యాలీ.

**మ హన్ న్యూస్ మార్చ్ 23 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్.** భగత్ సింగ్ 95 వర్ధంతి సందర్భంగా సిఐటియు అబ్దుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపు నగర్ రైతు బజార్ నుంచి సాగర్ హోటల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి ఐ టి యు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలు కానీ లక్ష్మణ్, సి ఐ టి యు జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్య మాట్లాడుతూ మార్చి 23 షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుదేవులు తమ ప్రాణాలను దేశం కోసం, బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా తునప్రాయంగా అర్పించిన రోజు. అంతరాలు, వివక్షతలు, శ్రమ దోపిడి లేని సమసమాజం కావాలని పోరాడి వరి కోయాలకు, ఉయ్యాలలూగిన విప్లవ వీర కిశోరాలు, విలువైన దేశభక్తులు భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవులు మనకు దూరమైన రోజు. మతం అనేది మనిషి బలహీనతకు సాంకేతం అని, మనుషులను విడదీసే వ్యవస్థను భగత్ సింగ్ తీవ్రంగా వ్యతిరేకరించారని, నిజమైన స్వాతంత్రం అంటే కేవలం బ్రిటిష్ పాలకులు వెళ్లిపోవడం కాదు సామాన్యులు కార్మికులు రైతులు ప్రతి ఒక్కరు దోపిడి రహిత సమాజంలో జీవించడమే భగత్ సింగ్ ఆశయమని, వారి




ఆశయాల కొనసాగింపులో ప్రజలను దోపిడీ చేస్తున్న కార్పొరేట్ శక్తులను పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడడమే భగత్ సింగ్, సుఖ దేవ్, రాజు గురువులకు అర్పించే నిజమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేవదానం, గోడి తిమ్మప్ప, ఆంజనేయులు, దుర్గా నాయక్, మల్లారెడ్డి, సాధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్వాన పత్రాలు, వినతి పత్రాలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.

**మ హన్ న్యూస్ మార్చ్ 23 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ బస్తీల ప్రజలు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడును షాపూర్ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ సమస్యలపై, వివిధ బస్తీలలో నెలకొను ఉన్నటువంటి మౌలిక సమస్యలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా వంటి సమస్యలను పరిష్కరించాలని, శుభ కార్యాలకు స్వాగతం అంటూ వినతిపత్రాలు, ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంలో శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులతో తక్షణమే మాట్లాడి అక్కడికి అక్కడ కొన్ని సమస్యలు త్వరితగతిన పరిష్కరించారు. మరికొన్నిటిని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని వివిధ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వివిధ బస్తీల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## కాకర్ల సుబ్బారావు అవార్డు గ్రహీత మా పద్మశాలి ముద్దుబిడ్డ కు అభినందనలు మీ కర్నాటే



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 23** కాకర్ల సుబ్బారావు అవార్డు గ్రహీత మా పద్మశాలి ముద్దుబిడ్డ శీరంధాస్ శ్రీనివాస్ గారు, ప్రిన్సిపాల్ నిజాం వైద్య విజ్ఞాన సంస్థ వైద్య అనుబంధ వృత్తి విజ్ఞాన కళాశాల అధ్యక్షులు మెడికల్ రేడియాలజీ ఇమేజింగ్ ఫెరి ప్యూటిక్ టెక్నాలజీ ప్రొఫెషనల్ జాతీయ మండలి అధ్యక్షులు వైద్య అనుబంధం వృత్తుల జాతీయ కమిషన్ సభ్యులు సీఈవో సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియో గ్రాఫర్స్, ఉద్యమాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లాలోని మా పద్మశాలి జాతిలో పుట్టినటువంటి జాతిరత్నం నాంపల్లి మట్టిలో పుట్టి పెరిగిన మాణిక్యం లాంటి మా పద్మశాలి ముద్దుబిడ్డ మిమ్మల్ని కన్న మీయొక్క తల్లిదండ్రులకు తలవంచి నమస్కరిస్తున్నాను వీరి యొక్క తల్లితండ్రులు, వీరి యొక్క తల్లి చంద్రమ్మ, వీరి తండ్రి గారు గోవిందు గారు, వీరు స్వాతంత్ర సమరయోధులు నల్లగొండ జిల్లా ఉద్యమాల పురిటి గడ్డలో పుట్టిన గోవింద్ గారు మరియు వీరి యొక్క కుమారుడు శీరందాస్ శ్రీనివాస్ గారు నాంపల్లి అనే కు గ్రామంలో పుట్టి పెరిగిన మీరు భారత దేశంలోనే మంచి పేరు ప్రతిష్టలు తేవాలని మీరు మరిన్ని అవార్డులు రివార్డులు పొందాలని కోరుకుంటూ అలాగే మా పద్మశాలి జాతిలో మా నేత జాతిలో మా చేనేత జాతిలో పుట్టిన మీరు ఈరోజు నిమ్స్ వైద్య విజ్ఞాన పరిషత్ లో గౌరవ డాక్టర్ కాకర్ల సుబ్బారావు గారి అవార్డును పొందిన మీకు మరియు అవార్డు అందించిన గౌరవ నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ గారు డాక్టర్ నగిరి బీరప్ప గారి యొక్క హస్తములచే పొందిన మీకు అలాగే మీ యొక్క నిమ్స్ హాస్పటల్ యాజమాన్యానికి మరియు మీకు సహకరించిన నిజాం వైద్య శాల వైద్యులకు వైద్య వృత్తిదారులకు మరియు మీ యొక్క యాజమాన్యానికి అందరికీ కూడా అభినందనలు శుభాకాంక్షలు మరియు మీ యొక్క ధర్మపత్ని శ్రీమతి తిరందాస్ మంగమ్మ గారికి నా అభినందనలు శుభాకాంక్షలు నా పద్మశాలి జాతిలో పుట్టి పెరిగిన బిడ్డ మీరు ఒక జాతిరత్నం వలె బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు పద్మశాలి జాతికి నేత జాతికి చేనేత జాతికి మీయొక్క సేవలను అందించాలని మీరు మీ యొక్క సేవలను 24/7 అందించి బడుగు బలహీన వర్గాలకు అట్టడుగు వర్గాలకు ఆదివాసీలకు అందరికీ కూడా మీ యొక్క నిమ్స్ హాస్పిటల్ లో అందరికీ అందుబాటులో ఉంటూ అందరికీ సేవలు అందించాలని కోరుకుంటూ మీరు మరిన్ని అవార్డులు రివార్డులు పొందాలని ఒక గవర్నర్ గారితో ఒక ముఖ్యమంత్రి గారితో ఒక భారత ప్రధానమంత్రి గారితో ఒక భారత రాష్ట్రపతి గారితో మీరు అవార్డులు తీసుకోవాలని నిన్ను అభిమానించే మీ అన్న ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్ మరియు, కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, కే ఎం ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, మనోహర్ అను నాలుగు పదములు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్

## వడ్డెర సంఘం రాజుల క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన బి ఆర్ ఎస్ నాయకులు శంబి పూర్ కృష్ణ.

**మ హన్ న్యూస్ మార్చ్ 23 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్రా రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్ బరంపేట కార్తికేయ గ్రౌండ్స్ లో వడ్డెర సంఘం రాజు వారి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్ నేత శంబిపూర్ కృష్ణ, ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ యువత క్రీడా పోటీల్లో రాణించాలని గెలుపు కంటే క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, క్రమశిక్షణ లే ఎక్కువ విలువైనవి అని తెలిపారు, తను నైపుణ్యాలలో ప్రదర్శించడానికి శాశ్వత స్నేహ బంధాలను పెంపొందించుకోవడానికి లభించిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్ని జట్లకు విజయం చేకూర్చాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్ ప్రారంభిస్తూ తదితర పాజిటివ్ లక్షణాలను టోర్నమెంట్ ప్రారంభ సందర్భంలో జట్టులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపల్ బి ఆర్ ఎస్ యువ నాయకులు గద్దె గణేష్, కుమారి యాదవ్, అరికెల సురేష్ మరియు బౌరంపేట బి ఆర్ ఎస్ యువ నాయకులు కుమ్మరి మల్లేష్, వి తిరుపతి, రాజు, బాలరాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551